ప్రచురణ తేదీ : 05-15-2019 రచయిత పేజీని సమర్పించినవారు:_____

# చర్ల గణపతి శాస్త్రి

# వేదవిజ్ఞానము

1985
ందటి ముద్రణము
జయదశమి
తులు: 500

లలితఆర్ట్ప్రెస్
విశాఖపట్నం-1

123
2-87

Acc No 5064
294.109
SHAN

Acc No 5064

## చర్ల గణపతిశాస్త్రి

చర్ల గణపతిశాస్త్రి
33 కిర్లంపూడి లేఔటు
[illegible]

వెల: 10-00

## వేదము — సత్యాన్వేషణ

వేదములు భగవంతుని నిశ్వాసలవంటివనియు దానికి కర్త అని ఎవఁడును ఉన్నట్లు తెలియుటలేదు గాన అవి అపౌరుషేయములనియుఁ బెద్దలందురు. వేదములు వర్ణాశ్రమ ధర్మములను గూర్చి చెప్పినవి. ఈ వేదములను శ్రుతులు (ధ్యానావస్థలో ఋషులకు వినఁబడినవి.) అనియు అందురు. వీనిని స్మరించి చెప్పఁబడినవి స్మృతులు, ఆ స్మృతులను మనువు ఆపస్తంబుఁడు మొదలగువారు చెప్పిరి. అందులో బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రు లనువర్ణములవారు కల్గుదు రనియు వారి వారికి వేరువేరు కర్మ లున్నవని ఆ ఋషులు చెప్పిరి. వేదములు చదువుట, చదివించుట, యజ్ఞములు చేయుట చేయించుట, దానము చేయుట పుచ్చుకొనుట అను ఆరు కర్మలు బ్రాహ్మణులకుఁ జెప్పఁబడినవి. వేదములు చదువుట, యజ్ఞములు చేయుట, దానమిచ్చుట, యుద్ధముచేయుట, రాజ్యపాలనము అను కర్మలు క్షత్రియులకుఁ జెప్పఁబడినవి. వైశ్యులకు మొదటి మూడును వర్తకము చేయుట, పశుపాలన, కృషి కర్మ అని చెప్పఁబడెను. శూద్రులకు సేవ చేయుట వృత్తి అని చెప్పఁబడినది.

యోऽనధీత్య ద్విజో వేద మన్యత్ర కురుతే శ్రమం
స సాన్వయః శూద్రవమః పాత్రకాణాం సప్రపద్యతే

తల్లి గర్భమునుండి పుట్టుట, గురువు దగ్గర జ్ఞానము పొందుట (జ్ఞాన జన్మ) అను ఈ రెండుజన్మలు గలవారు ద్విజులనఁబడిరి. వారు బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు అయి యున్నారు. ఆ ద్విజులు అనఁగా బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులు వేదము చదువక ఇతరములందు శ్రమ చేసినచో వారును శూద్ర సమానులవుదురని స్మృతి చెప్పుచున్నది. ఆ వేదము కూడ అర్థము సహితముగాఁ జదువకపోయినచో వాఁడు ఎద్దుమొద్దువంటివాఁడు. అర్థజ్ఞానములేని వేదమువలన ఉపయోగము లేదని యాస్కాదులు చెప్పిరి. ఆ బ్రాహ్మణులు కూడ పై కర్మలే చేయవలయునే కాని సేవా వృత్తియు ధన సంచయమును చేయరాదనియు శరీరపోషణముకంటె ఎక్కువ యుంచుకొన రాదనియు స్మృతులు హెచ్చరించినవి. "సేవా వృత్తిః శ్వ వృత్తిః స్యాత్. శ్వ వృత్తిర్న కదాచిచ" "కృషి కర్మచ వారయేత్" సేవావృత్తి కుక్కవృత్తి

యనియు ఆ వృత్తి యొక్కటికిఁ జేయరాదు. జీవికకు తప్పనిసరియైనచో ఆపద్ధర్మముగా "కృషి కర్మ" మాత్రము చేయించవచ్చుననియు స్మృతులు ఘోషించినవి. ఇది ప్రాచీన ధర్మము.

ఇదివరలో ఇటువంటి కర్మలు చేయువారున్నను నేడు మాత్రము ఎవరో కొందరె ప్రవేళ్ళమీద లెక్కపెట్టఁదగినవారుగనే యున్నారు. పూర్వము చెప్పఁబడిన ధర్మముల ప్రకారము అర్థజ్ఞాన పూర్వకముగా వేదములు చదువక, సేవకవృత్తి చేయుచు ధనసంపాదనము చేయుచుండుటచే వారు వేదధర్మము నుండి భ్రష్టులైనట్లే. కాని నేడు పై ధర్మములు ఆచరించకపోయినను జన్మ చేతనె బ్రాహ్మణులమనుకొనువారిని బట్టి వారివలెనే మేమును ఎందుకు వేదములు చదువరాదు? మాకంటె వారి ఘనత ఏమి" అని నేటివారు చెప్పుచున్నారు. మరియు శూద్రాదులు వేదార్హులు ఎందుకు కారు అని ఈ క్రింది సూక్తులను ప్రమాణముగా చెప్పుచున్నారు.

యథేమాం వాచం కల్యాణీ మావదాని జనేభ్యః
బ్రహ్మరాజన్యాభ్యాం శూద్రాయచార్యాయ చ స్వాయ చారణాయ
(యజు. అధ్యా. 26-2)

ఈ కల్యాణమైన వేదవాక్కును బ్రాహ్మణునకు, రాజునకు, శూద్రునికి, వైశ్యునికి స్వసంబంధియగు వానికి చెప్పితినో అట్లే నీవు చెప్పుచున్నాను" అను సూక్తి యజుర్వేదములోఁ గనిపించుచున్నది. వారివారి ప్రవర్తనను బట్టియు శూద్రాదులు బ్రాహ్మణాదులుగాను, బ్రాహ్మణాదులు శూద్రాదులుగా నగుదురు.

శూద్రోబ్రాహ్మణతా మేతి బ్రాహ్మణశ్చైతి శూద్రతామ్
క్షత్రియాజ్జాత మేవంతు విద్యాద్వైశ్యాత్తథైవచ
(మను. 10– 5)

అని యీ సూక్తి చెప్పుచున్నది.

ధర్మచర్యయా జఘన్యోవర్ణః పూర్వం పూర్వం వర్ణమాపద్యతే జాతిపరివృత్తౌ అధర్మ చర్యయా పూర్వోవర్ణో జఘన్యం జఘన్యం వర్ణమాపద్యతే జాతి పరివృత్తౌ
(ఆపస్తంబ)

ధర్మాచరణచే క్రింది క్రింది వర్ణము తనపై పైవర్ణమును పొందును. అధర్మాచరణచేత పైపై వర్ణము తన క్రింది వర్ణమును పొందును అని యాపస్తంబుడు చెప్పెను.

స్వాధ్యాయేన జపైర్హోమై స్త్రైవిద్యేనేజ్యయా సుతైః
మహా యజ్ఞైశ్చ యజ్ఞైశ్చ బ్రాహ్మీయం క్రియతే తనుః

(మను. ౨–౨౮)

బాగుగానున్న మంచి చదువుచేత, జపములచేత, హోమములచేత వేదత్రయ పాఠముచేత ఇష్టిచేత, సుతులచేత, మహాయజ్ఞములచేత యజ్ఞములచే ఈ శరీరము బ్రహ్మకు సంబంధించినదిగా అనఁగా బ్రాహ్మణవర్ణమునదిగా చేయబడుచున్నది అని

న విశేషో౽స్తి వర్ణానాం సర్వం బ్రాహ్మమిదం జగత్
బ్రహ్మణా పూర్వ సృష్టం హి కర్మభి ర్వర్ణతాంగతం (భారతము)
చాతుర్వర్ణ్యం మయాసృష్టం గుణకర్మ విభాగశః (గీత)

వర్ణములలో విశేషము లేదు. బ్రహ్మచే సృజింపబడినవి. కర్మలచే ఆయా వర్ణములైనవి. నాచేత గుణకర్మల విభాగమునుబట్టి నాలుగు వర్ణములు సృజింపఁబడినవి అను సూక్తులను నేఁటివారు సత్త్వాది గుణములనుబట్టి బ్రాహ్మణాదులుగాఁ జేయఁబడిరని చెప్పుదురు. పూర్వులు వారువారుచేసిన సాత్త్వికాది గుణకర్మలనుబట్టి బ్రాహ్మణాదులుగా సృజించితినని యర్థము చెప్పుదురు. మరియు దీనికి ప్రమాణముగా నిట్లు చెప్పుదురు.

"రమణీయచరణా రమణీయాం యోనిం ప్రపద్యంతే కపూయ చరణాః కపూయాం యోనిం ప్రపద్యంతే శ్వయోనిం వా చండాల యోనింవా"

"మంచి ప్రవర్తనగలవారు మంచిజన్మను పొందుదురు. చెడు ప్రవర్తనగలవారు కుక్కగానో చండాలుడుగానో పుట్టుదురు" అని.

మరియు శస్త్రగురువులు ద్రోణ, కృపాచార్యులు యుద్ధముచేసినను బ్రాహ్మణులుగానే పరిగణింపబడిరి. బ్రహ్మజ్ఞానమున్న జనకాదులు క్షత్రియులుగాను విదురాదులు శూద్రులుగాను పరిగణింపఁబడిరి.